# MODEL PAPER
## వృద్ధి, అభివృద్ధి మరియు గణాంక శాస్త్రం

1. భారత దేశ మొదటి పంచ వర్ష ప్రణాళిక ఏ నమూనా ఆధారంగా రూపొందించ బడెను?
   1. మహల్ నోబిస్  2. హరాడ్ డోమర్
   3. ఫెల్డ్‌మన్  4. రాజ్ మరియు సేన్

2. జనాభా శాస్త్ర పితామహుడిగా ఎవరు పిలువ బడుచున్నారు?
   1. మాల్థస్.  2. ఆడమ్‌స్మిత్
   3. J.B సే  4. ఆర్థర్ లూయీస్.

3. పేదరికపు విషవలయాల సిద్ధాంతం వీరి చేత అభివృద్ధిచేయబడెను?.
   1. ఫెల్డమన్  2. J.E మీడ్
   3. రాగ్నార్ నర్క్స్  4. రాబిన్‌సన్

4. ఉత్పత్తి పద్ధతుల ఎంపిక(choice of Techniques)అనే పుస్తకాన్ని రచించినది?
   1. K.N. రాజ్  2. T.N. శ్రీనివాసన్
   3. A.K. సేన్  4. జగదీష్ భగవతి

5. శ్రమ విభజన మార్కెట్ విస్తృతిచే పరిమిత మగును అని పేర్కొన్నది?
   1. J.S మిల్  2. రికార్డో
   3. లూయీస్  4. ఆడమ్‌స్మిత్

6. షుంపీటర్ తన ఆర్థిక వృద్ధి సిద్ధాంతంలో క్రింది వానిలో ఏకారకానికి అధిక ప్రాధాన్యత నిచ్చెను?
   1. స్వేచ్ఛా వ్యాపార సిద్ధాంతము  2. జనాభావృద్ధి
   3. నవకల్పనలు  4. మిగుల విలువ

7. క్రింది వానిలో విస్తృతమైన పేదరికానికి కారణము కానిది?
   1. తక్కువ తలసరి ఆదాయము  2. పొదుపు
   3. నిరుద్యోగిత  4. అల్పఉత్పాదకత.

8. క్రిందివారిలో వేతన వస్తు నమూనాను అభివృద్ధి చేసినది?
   1. మారిష్ డాబ్  2. A.K. సేన్
   3. వకీల్ మరియు బ్రహ్మానంద  4. P.C మహల్ నోబిస్

9. శ్రమకు చెల్లించే ధర కంటే మూలధనానికి చెల్లించే ధర ఎక్కువగా ఉంటే అది ఈ పద్ధతికి సంబంధించినది?
   1. మూలధన సాంద్రత పద్ధతి
   2. శ్రమ సాంద్రత పద్ధతి
   3. స్థిర ఉత్పత్తి పద్ధతి
   4. అదనపు సమాచారం లేకుండా ఏమీ చెప్పలేము.

10. ఫిషర్, క్లార్క్ సిద్ధాంతం ప్రకారం నిరంతర అభివృద్ధి ప్రక్రియలో వనరులు ఒక రంగం నుంచిమరొక రంగానికి ఏ క్రమములో తరలును?
   1. వ్యవసాయము-సేవలు-మాన్యుఫేక్చరింగ్
   2. వ్యవసాయము- మాన్యుఫేక్చరింగ్-సేవలు
   3. మాన్యుఫేక్చరింగ్-వ్యవసాయము- సేవలు
   4. మాన్యుఫేక్చరింగ్- సేవలు-వ్యవసాయము

11. ప్రదర్శనా ప్రభావము వీరికి చెందినది?
   1. లూయీస్  2. మిర్దాల్
   3. డ్యుసెన్ బర్రి  4. రాగ్నార్‌నర్క్స్

12. బహుళ సహ సంబంధము దీనిని తెలుపును?
   1. ఏక చరాంకము
   2. రెండు చరాంకాలు
   3. మూడు లేదా అంతకంటే ఎక్కువ చరాంకాలు
   4. ఏదీకాదు.

13. పేదరికపు విషవలయాలు అనగా?
   1. ఆదాయము సంపదల మధ్య చక్రీయ ప్రవాహము
   2. జనాభావృద్ధి, మరణరేటు, పునరుత్పత్తి మధ్యగల చక్రీయ ప్రవాహము.
   3. చర్య, ప్రతిచర్యల పరస్పర ప్రభావము వల్ల ఒక పేదదేశాన్ని పేదరిక స్థితిలో ఉంచే ప్రవాహము
   4. పేదలు, ధనికులు మధ్య నిరంతర ఆదాయ ప్రవాహము.

14. సంతులిత వృద్ధి వ్యూహము వీరితో సబంధము కలిగి ఉంది?
   1. Dr. V.K.R.V.రావు  2. జోన్ రాబిన్‌సన్
   3. రాగ్నార్ నర్క్స్  4. లైబిన్ స్టీన్

15. క్రింది వానిలో అసంతులిత వృద్ధి వ్యూహంతో సంబధం లేని వారు,
   1. హర్షమన్  2. రోస్టోవ్
   3. సింగర్  4. లూయీస్

16. 2010 ప్రపంచ అభివృద్ధి నివేదిక ప్రకారము 2008 సం॥నికి భారత తలసరి G..N.I డాలర్ల రూపంలో ఎంత?
   1. $ 670  2. $ 3337
   3. $ 956  4. $ 1070

17. రోస్టోవ్ ప్రకారము భారత దేశము ప్లవన దశలోకి ప్రవేశించినది

1. 1961  2. 1952
3. 1953  4. 1954

18. ఆర్థికాభివృద్ధి దీనిని కలిగి ఉంటుంది ?

1. గుణాత్మక సూచీలు  2. పరిమాణాత్మక సూచీలు
3. 1 & 2  4. 1 కాదు. 2 కాదు.

19. డిమాండ్ వైపు మరియు సప్లై వైపు అల్పాభివృద్ధి దేశము దేని తో ఆవరించి ఉంటుంది?

1. నిరుద్యోగిత
2. మూలధన కల్పనల సమస్య
3. తక్కువ తలసరి ఆదాయము
4. పేదరికపు విషవలయాలు

20. రాగ్నార్ నర్క్స్ అల్పాభివృద్ధి దేశాలను దీని దృష్ట్యా నిర్వచించెను?

1. సహజ వనరుల కొరత
2. మూలధనకొరత
3. మానవ వనరుల కొరత.
4. సాంకేతిక పరిజ్ఞానం కొరత.

21. ఆర్థిక అభివృద్ధి కోణము దృష్ట్యా పొదుపు అనేది

1. వృద్ధిని నిర్ధారించే ఒకే ఒక కారకము
2. వృద్ధిని నిర్ధారించే కారకాలలో ఒకటి
3. వృద్ధిని నిర్ధారించే ప్రధాన కారకము
4. వృద్ధితో సంబంధం లేదు.

22. నెల్సన్ ప్రకారము "అల్పస్థాయి సమతౌల్య వల" వెనుకబడ్డ దేశాలలో ఈ కారణంగా ఏర్పడుతుంది.

1. జనాభా అధికవృద్ధిరేటు
2. జాతీయాదాయం తక్కువ వృద్ధిరేటు
3. తలసరి ఆదాయాల తక్కువ వృద్ధిరేటు
4. తక్కువ జనాభా రేటు.

23. అల్పాభివృద్ధి దేశాలు వెనుకబడి ఉన్నప్పటికీ ఆర్థిక వ్యవస్థలో కొన్ని భాగాలు అభివృద్ధి ప్రయత్నములో విజయవంత మగును. ఇది ఈ పరిస్థితిని సృష్టించును?

1. అత్యధికవృద్ధి  2. ద్వంద్వత్వము
3. ఆదాయ అసమానతలు  4. ఏదీకాదు.

24. ఆర్థర్ లూయిస్ ప్రకారము ద్వంద్వ ఆర్థిక వ్యవస్థ వేటి ఉనికిని తెలియ జేస్తుంది?.

1. వ్యవసాయము, పరిశ్రమ
2. వెనుకబడ్డ అతిపెద్ద వ్యవసాయ రంగం మరియు స్వల్ప ఆధునిక రంగం
3. ఆధునిక సాంకేతిక పద్ధతులు మరియు సాంప్రదాయ సాంకేతిక పద్ధతులు
4. శ్రామికులు మరియు పెట్టుబడిదార్లు

25. వృద్ధి, అభివృద్ధి అనే భావనలకు సంబంధించి ఈ క్రింది వానిలో వృద్ది అనగా?

1. ద్రవ్యరూపంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల
2. ద్రవ్యరూంలో తలసరి ఆదాయం పెరుగుదల
3. వాస్తవరూపంలో స్థూల జాతీయోత్పత్తి పెరుగుదల
4. వాస్తవ రూపంలో తలసరి ఆదాయం పెరుగుదల

26. 5% పెట్టుబడి రేటు నుంచి 10% లేదా అంతకంటే ఎక్కువ పొదుపు, పెట్టుబడులు ఈ దశలో ఉంటాయి?

1. సంప్రదాయ సమాజం  2. ప్లవన దశకు పూర్వం
3. ప్లవన దశ  4. పరిపక్వత వైపు నడుపు.

27. లారెంజ్ వక్రరేఖ క్రింది వానిలో దేనిని ఆధ్యయనం చేయును?

1. సగటులు  2. విస్తరణ మానాలు
3. సహసంబంధము  4. సూచీసంఖ్యలు..

28. హారర్ డోమర్‌వృద్ధి నమూనా ప్రకారం, ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క అంచనా వేసిన వృద్ధిరేటు సాలినా 8% ఉపాంతమూలధన ఉత్పత్తి నిష్పత్తి 3.5:1 అయితే కావలసిన పెట్టుబడి రేటు దీనికి సమానంగా ఉండాలి..

1. 20%  2. 28%
3. 13.5%  4. 4.5%

29. సైమన్ కుజ్‌నెట్స్ ప్రకారం అభివృద్ధి ప్రక్రియలో ఆదాయ అసమానతలు

1. తగ్గును  2. పెరుగును
3. మొదట తగ్గి తరువాత పెరుగును
4. మొదట పెరిగి తరువాత తగ్గును

30. ప్రచ్ఛన్ననిరుద్యోగితను నిక్షిప్త పొదుపుగా ఉపయోగించుకొని దేశాలు అభివృద్ధి చెందవచ్చు అని చెప్పిన అర్థ శాస్త్రవేత్త?

1. రాగ్నార్ నర్క్స్  2. P బారన్
3. E డోమర్  4. W.W రోస్టోవ్

31. కంటే తక్కువ ఓజివ్ వక్రరేఖ, కంటే ఎక్కువ ఓజివ్ వక్రరేఖ ఖండించుకొన్న బింధువు ద్వారా దేనిని గణించ వచ్చు?
1. మధ్యగతం 2. హర మధ్యమము
3. అంక మధ్యమము 4. గుణమధ్యమము..

32. ఉపాంత మూలధన ఉత్పత్తి నిష్పత్తి అంటే కావలసిన ?
1. ఒక అదనపుUnit ఉత్పత్తి పెంచడానికి కావలసిన మూలధన పెరుగుదల
2. మొత్తం మూలధనానికి మొత్తం ఉత్పత్తికి మధ్యగల నిష్పత్తి
3. మూలధనం విలువ ÷ ఉత్పత్తి విలువ
4. మొత్తం మూలధనం – మొత్తం ఉత్పత్తి

33. క్రింది వానిలో దేనిని Non Communist Manifesto అంటారు?.
1. రోస్టోవ్ యొక్క " The Stages of Economic Development "
2. హరాడ్ యొక్క "Towards Dynamic Economics"
3. హరీ జార్జెస్ యొక్క "Progress and Poverty"
4. లియోంటిఫ్స్ యొక్క "The struture of the American Economy "

34. భౌతిక జీవన ప్రమాణ సూచి(PQLI) దీనిపై ఆధారపడి ఉన్నది.
1. అక్షరాస్యత శాతము, శిశుమరణరేటు మరియు జీవిత కాలంపై.
2. సరిపడు ఆహార సప్లై, నీరు, గృహవసతి మరియు ఆరోగ్యసేవలు
3. పారిశుభ్రత వసతులు, విద్య, మరియు సంక్షేమకార్య క్రమములు
4. పైవన్నిను.

35. మంచి సగటు పొందవలసిన లక్షణాలలో లక్షణం కానిది?
1. అన్ని చరరాశులపై ఆధారపడి ఉండాలి.
2. ఖచ్చితమైన నిర్వచనం ఉండాల్సిన అవసరం లేదు.
3. ప్రతిచయిన (Sampling) స్థిరత్వం ఉండాలి.
4. అర్థంచేసుకొనుట, గణించుట శులభంగా ఉండాలి.

36. కో టి సహ సంబంధ గుణకాన్ని తెలిపేందుకు క్రిందివానిలో సరియైన సూత్రము?

$1)1-\frac{6\varepsilon d^2}{n^3-n}$

$2)1-\frac{6\varepsilon d^2}{n-1}$

$3)1-\frac{6\varepsilon d^2}{n^2-1}$

$4)1-\frac{6\varepsilon d^2}{n^3-1}$

37. మధ్యం > మధ్యగతం > బహుళకం ఉంటే వచ్చే రేఖ?
1. ఋణాత్మక అసౌష్టవ రేఖ
2. ధనాత్మక అసౌష్టివ రేఖ
3. సాధారణ రేఖ
4. సౌష్టవ రేఖ

38. భారత దేశంలో నిరుద్యోగితా రేటు నిర్వచనం ప్రకారం నిరుద్యోగుల సంఖ్య నిష్పత్తిని దీనికి గణిస్తారు?
1. మొత్తం జనాభా
2. పిల్లలు మినహాయించి మొత్తం జనాభా
3. మొత్తం లేబర్ ఫోర్స్
4. వృద్దులు మినహాయించి మొత్తం జనాభా

39. జీవిత భీమాలో (Policy) పాలసీదారుడి వయస్సుకి, అతను చెల్లించాల్సిన ప్రీమియమ్‌కు మధ్య సంబంధం?
1. ఋణాత్మక సహ సంబంధం
2. ధనాత్మక సహ సంబంధం
3. సహసంబంధం లేదు
4. బహుళ సహసంబంధము.

40. కొనసాగించ దగిన అభివృద్ధి అనగా
1. భవిష్యత్ తరాల వారి అవసరాలు రాజీచేస్తూ ప్రస్తుత తరంవారు తమ అవసరాలు నెరవేర్చుకొనుట
2. భవిష్యత్ తరాల వారి అవసరాలు దెబ్బతినకుండా ప్రస్తుత తరం వారు తమ అవసరాలు తీర్చుకొనుట.
3. ప్రస్తుత తరాలవారి అవసరాలు దెబ్బతినకుండా భవిష్యత్ తరం వారు తమ అవసరాలు తీర్చుకొనుట.
4. ప్రస్తుత తరం వారు తమ అవసరాలు తీర్చుకంటూ భవిష్యత్ తరాలవారి అవసరాలను విస్మరించుట.

41. చతుర్థాంశక వ్యాప్తి (Inter Quartile Range) మినహాయించేది?
1. 100% విలువలను 2. 50% విలువలను
3. 25% విలువలను 4. ఏదీకాదు

42. అంక మధ్యమము ± 3 ప్రామాణిక విచలనములు తెలిపే విస్తీర్ణము?
1. 90% అంశాలు 2. 68% అంశాలు.
3. 95% అంశాలు 4. 99% అంశాలు

43. రోస్టోవ్ దశలలో ఏ దశలో Self Sustained growth సంభవించును?
1. ప్లవనదశ
2. డ్రైవ్‌టు మెట్యూరిటీ
3. సాంప్రదాయ సమాజము
4. అధిక సామూహిక వినియోగదశ.

44. మధ్యగతము అనగా?

1. 4వ దశాంశము  2. 8వ దశాంశము

3. 50 వ శతాంశము  4. ఏదీకాదు

45. లైబన్ స్టీన్ తన Critical minimum effort సిద్ధాంతములో జనాభాను ఈ కారకంగా భావించెను?

1. ఆదాయాన్ని సృష్టించేది.
2. పెట్టుబడిని ప్రేరేపించేది
3. మార్కెట్‌ను విస్తృత పరిచేది
4. ఆదాయాన్ని అణిచివేసేది..

46. 10,12,18,14,15,7,17,20 అనే దత్తాంశానికి వ్యాప్తిఎంత?

1. 9  2. 10

3. 12  4. 13

47. సహసంబంధ గుణకము దీనితో స్వతంత్రంగా ఉంటుంది?

1. తరహా (scale) మాత్రమే  2. మూలము మాత్రమే

3. తరహా మరియు మూలము  4. వెర్టెక్స్ (vertex)

48. సహసబంధ గుణకము?

1) పరిమితి లేదు  2). ఒకటి కంటే తక్కువ

3). −1 కంటే ఎక్కువ  4). ఏదీ కాదు.

49. సంతులిత వృద్ధి సిద్ధాంతం పై ప్రధాన విమర్శఏమనగా?

1. మార్కెట్‌పరిమాణము  2. బహిర్గత ఆదాలు

3. వనరుల కొరత  4. అధిక జనాభా

50. స్వర్ణయుగంలో కూడిన సంపూర్ణ ఉద్యోగిత సమతౌల్యము అనే భావన వీరిది?

1. రాజెస్టివ్ రోడాన్  2. గుర్నార్ మిర్థాల్

3. రాబిన్‌సన్  4. H లైబిన్‌స్టీన్.

51. మార్క్స అభివృద్ధి సిద్దాంతానికి సంబంధించి సరియైనది ఏది?

1. లాభాలరేటు ప్రత్యక్షంగాOCC తో మడిపడి ఉంటుంది
2. మిగులు విలువ రేటుతో లాభాల రేటు విలోమ సంబంధాన్ని కలిగి ఉంటుంది.
3. లాభాల రేటు మిగులు విలువతోను,OCC తోను ప్రత్యక్ష సబంధాన్ని కలిగి ఉంటుంది
4. లాభాల రేటు మిగుల విలువతో ప్రత్యక్ష సంబంధాన్ని కలిగి ఉంటుంది.

52. క్రిందివానిలో సామాన్య పంపిణీకి సంబంధించి (Normal Distribution) సరియైనది ఏది?

1) ప్రామాణిక విచలనం > మధ్యమ విచలనం > చతుర్థాంశ విచలనం

2) చతుర్థాంశ విచలనం > మధ్యమ విచలనం > ప్రామాణిక విచలనం

3) మధ్యమ విచలనం>ప్రామాణిక విచలనం > చతుర్థాంశ విచలనం

డి) చతుర్థాంశ విచలనం > మధ్యమ విచలనం>ప్రామాణిక విచలనం

53. ప్లవనదశకు అవసరమైనది?

1. జాతీయాదాయంలో పెట్టుబడిరేటు 10%పైన ఉండాలి
2. ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రధానరంగాలు అధికవృద్ధిరేటుతో అభివృద్ధి చెందాలి.
3. ఆర్థికవ్యవస్థ ఆధునికరంగవిస్తరణకు రాజకీయ, సాంఘీక, సంస్థాగత ప్రేమ్‌వర్క్ సహాయ పడాలి.

క్రిందికోడ్‌ను ఉపయోగించి సరియైనది ఎన్నుకొనండి?

1) 1మాత్రమే  2) 1&2

3) 1&3  4) 1,2 &3

≥54. ఆర్థికాభివృద్ధికి, ఆర్థికవృద్ధికి మధ్య వ్యత్యాసంనకు సంభందించి సరికానిది?

1. మొదటిది అల్పాభివృద్ధి దేశాలకు, రెండవది అభివృద్ధి చెందిన దేశాలకు సంభందించినది.
2. మొదటిది ఆర్థిక వ్యవస్థలో నిర్మాణంలో మార్పునకు చెందగా, రెండవది ఉత్పత్తికి చెందినది.
3. మొదటి పంపిణీని తెలపగా, రెండవది సంక్షేమాన్ని తెలుపును..
4. మొదటిది గుణాత్మక మైనది కాగా, రెండవది పరిమాణాత్మకమైనది.

55. సగటులకు సంబంధించి క్రింది వానిలో సరియైనది ఏది?

1. A.M ≥ G.M H.M  2. H.M G.M A.M

3. G.M A.M H.M  4. A.M = G.M H.M

56. క్రింది వానిలో తప్పుగా చెప్పబడిన జత ఏది?

1) ఆధునిక ఆర్థిక వృద్ధి –సైమన్ కుజ్‌నెట్స్

2) వృద్ధితో కూడిన పురోగాత్మక మార్పులు – ఆర్థికాభివృద్ధి

3) సహజవనరులు, పర్యావరణ పరిరక్షణ – వృద్ధి

4) Growth without Development-–రాబర్ట్ క్లోవర్

57. ఒక కంపెనీకి గల రెండు బ్రాంచిలలో 100 మరియు 80 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఆ రెండుబ్రాంచి ఉద్యోగుల జీతాల అంక మధ్యమము 1570 రూ/- మరియు 1750 రూ/- కంపెనీ రెండు బ్రాంచిలలోని ఉద్యోగస్తుల జీతాల అంక మధ్యమము ఎంత?

1) 1625రూ /- 2) 1650రూ/-
3) 1675రూ/- 4) 1700రూ/-

58. విస్తరణ ప్రభావము అనగా ఒక ప్రత్యేక ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందేటపుడు

1) ఆ ప్రాంత అభివృద్ధి వ్యయము దానిని అనుకున్న ప్రాంతాలకు విస్తరించును
2) ఆ ప్రాంత అభివృద్ధి వ్యయము మొత్తం దేశానికి విస్తరించును.
3) ఇతర ప్రాంతాల అభివృద్ధిపై అనుకూల ప్రభావాన్ని చూపును.
4) పై వేవీ కాదు?

59. కార్ల్‌మార్క్స్ పేర్కొన్న "ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కేపిటల్" తెలిపేది? (C= స్థిరమూలధనాన్ని, V=చరమూలధనాన్ని, S=మిగులువిలువలను తెలుపును)

1. $\frac{c}{s+v}$
2. $\frac{s}{c+v}$
3. $\frac{s}{cv}$
4. $\frac{c}{c+v}$

60. ఆర్థికాభివృద్ధికి తలసరి ఆదాయాన్ని కొలమానంగా తీసుకోవడంలోగల పరిమితికి సంబంధించి కానిది ఏది?

1) ఆదాయ పంపిణీని తెలియ జేయదు
2) జనాభా పెరుగుదల ప్రభావాన్ని సూచించదు
3) పెరిగిన ఉత్పత్తిలో వస్తు స్వభావాన్ని తెలియ జేయదు
4) ప్రాంతీయ అసమానతలను తెలియజేయదు.

61. శ్యామ్యూల్‌సన్ సూచించిన నికర ఆర్థిక సంక్షేమ సూచిని తెలిపేది?

1. వాస్తవG.N.P+విశ్రాంతి సమయము- మార్కెట్ కార్యకలాపాలు-పర్యావరణ కాలుష్యవ్యయం
2. వాస్తవG.N.P+విశ్రాంతి+మార్కెట్ కార్యకలాపాలు- పర్యావరణ కాలుష్యవ్యయం
3. వాస్తవG.N.P+విశ్రాంతి -గృహిణి సేవల - పర్యావరణ కాలుష్యవ్యయం
4. వాస్తవG.N.P+విశ్రాంతి+ గృహిణి సేవలు- పర్యావరణ కాలుష్యవ్యయం.

62. క్రింది విస్తరణలో తప్పుగా చెప్పబడినది?

1) PQLI -Physical Quality of life index
2) MPI - multipurpose poverty index
3) ICOR - Incremental Capital output Ratio.
4) GII - Gender inequality Index

63. ఆర్థికాభివృద్ధి మాపనలకు సంబంధించి అవి అభివృద్ధి చెందిన వరుసక్రమం

A) భౌతిక జీవన ప్రమాణ సూచీ
B) తలసరి ఆదాయ సూచీ
C) మానవాభివృద్ధి సూచీ
D) నికర ఆర్థిక సంక్షేమ సూచీ

1) B-D-C-A 2) D-B-A-C
2) B-C-D-A 4) B-D-A-C

64. సంచిత పౌనఃపున్య వక్రరేఖ ద్వారా ఏ రకపు సగటును అంచనా చేయవచ్చు.?

1. గుణమధ్యమము 2. హరమధ్యమము
3. మధ్యగతము 4. బహుళకము

65. రోస్టోవ్ వృద్ధిదశలను వాటి లక్షణాలతో జత చేయండి?

ఎ) డ్రైవ్‌టు మెచ్యూరిటీ
బి) సామూహిక వినియోగదశ
సి) ప్లవన దశకు ముందు పరిస్థితి
డి) సాంప్రదాయ సమాజము

1. శ్రామిక ఉత్పాదకత తక్కువగా ఉండుట
2. వ్యవసాయ రంగంలో సాంకేతిక విప్లవం
3. ఆర్థిక వ్యవస్థలో అన్నిరంగాలకు సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ
4. మన్నికగల వినియోగ వస్తువుల వినియోగం పెరుగుట

1. A-3 B-4 C-1 D-2
2. A-3 B-1 C-4 D-2
3. A-3 B-4 C-2 D-1
4. A-2 B-4 C-3 D-1

66. ఒక దత్తాంశంలో బాహుళకం 5, మధ్యగతం 15, అంకమధ్యమం 20, అయిన ఆ దత్తాంశము దీనికి చెందినది?

1. కుడివైపు వైషమ్యము
2. ఎడమవైపు వైషమ్యము
3. సౌష్టవం
4. సౌష్టవం కాదు వైషమ్యంకాదు.

67. కారల్‌మార్క్స్ వృద్ధి దశల సిద్ధాంతానికి సంబందిచి సరికానిది?
1. మార్క్స్ అభివృద్ధి దశలలో చివరిదశ కమ్యూనిజం
2 భూస్వామ్యవ్యవస్థ తరువాత సామ్యవాద దశ వస్తుంది
3. నూతన సాంకేతిక పరిజ్ఞానం వల్ల పెరిగే నిరుద్యోగులను "ఇండస్ట్రియల్ రిజర్వ్‌డ్ ఆర్మీ"గా పిలిచెను..
4. మిగుల విలువ, ఆర్గానిక్ కాంపోజిషన్ అనే భావనలు మార్క్స్‌వే.

68. భారత ఆర్థిక వ్యవస్థ జాతీయాదాయ వార్షిక వృద్ధి రేటును 7% సాదించాలని లక్ష్యంగా భావించినది. ICOR 3.5:1 ప్రమేయం చేస్తే. పట్టుబడి రేటు ఎంత ఉండాలి?
1. 21% 2. 24.5%
3. 10.5% 4. 3.5%

69. అభివృద్ధి ప్రణాళికలో వైవిద్య అంతరం (Two-gap) దీనకి వర్తిస్తుంది.?
1. ద్రవ్యోల్బణ, పెట్టుబడివిరామం
2. పొదుపు, ప్రతిద్రవ్యోల్బణ విరామం
3. విదేశీ మారక అంతరం
4. పొదుపు, విదేశీమారక ద్రవ్య నిరోధం

70. లారెంజ్ వక్రరేఖకు సంబంధించి సరియైనదిఏది.
1. ఆదాయ అసమానతలు గణించును
2. విస్తరణను కొలుస్తుంది 3. దీనిని సంచిత శాత వక్రరేఖ అందురు. 4. పైవన్నీయూ

71. అభివృద్ధిని దీనిలో మార్పులద్వారా గణిస్తారు?
1. సంవత్సరంలో వృత్తులలో ఉన్నజనాభా తలసరి GDPద్వారా
2. సంవత్సరంలో మొత్తం జనాభా తలసరి వాస్తవాదాయం ద్వారా
3. సంవత్సరంలో శ్రామిక శక్తి జనాభా యొక్క తలసరిGNP ద్వారా
4. పనిచేసే కుటుంబాల సగటు జీవన వ్యయం ద్వారా

72. క్రింది వానిలో అన్ని అంశాల పై ఆదారపడి గణించే మానం ఏది?
A) హర మధ్యమం, గుణమధ్యమం
B) వ్యాప్తి, చతుర్థాంక విచలనం
C) బాహుళకం, మధ్యగతం
D) అంక మధ్యమం, ప్రామాణిక విచలనం
1. A & B 2. B & C
3. C & D 4. A & D

73. క్రింది వానిని జత పర్చండి
A) సామాజిక ద్వంద్వత్వం 1. మింట్
B) సాంకేతిక ద్వంద్వత్వం 2. J.H. బొకే
C) విత్తద్వంద్వత్వం 3. హిగ్గిన్స్
D) అభిలషణీయజనాభా సిద్ధాంతం 4. డాల్టన్
1) A 2 B 3 C 1 D 4
2) A 2 B 3 C 4 D 1
3) A 3 B 2 C 1 D 4
4) A 1 B 2 C 3 D 4

74. అసంతులిత వృద్ధి సిద్ధాంతానికి సంబందించి సరియైనది ఏది?
1. తుది పరిశ్రమలు మొదలు పెట్టాలి
2. అత్యధిక అనుబందాలు గల పరిశ్రమ. ఇనుం ఉక్కు కర్మాగారం
3. అభివృద్ధివిదానంDivergent series పెట్టుబడులను ప్రోత్సహించి Convergent series of Investment ను నిరోదించేదిగా ఉండాలి.
4. పైవన్నియు

75. 1990 తరువాత భారత దేశంలో గృహరంగం యొక్క పొదుపు
1. ప్రైవేటు కార్పోరేట్ రంగం కంటే ఎక్కువగాను, ప్రభుత్వరంగ పొదుపు కంటే తక్కువగా ఉంది
2. ప్రైవేటు కార్పోరేట్ రంగ పొదుపు కంటే తక్కువగాను, ప్రభుత్వరంగ పొదుపు కంటే ఎక్కువగాను ఉంది.
3. ప్రైవేటు కార్పోరేట్ రంగం కంటే మరియు ప్రభుత్వరంగ పొదుపు కంటే ఎక్కువగా ఉంది
4. ప్రైవేటు కార్పోరేట్ రంగం కంటే మరియు ప్రభుత్వరంగ పొదుపు కంటే తక్కువగా ఉంది.

76. దీనిలో పెరుగుదల ప్రజాసంక్షేమం పెరుగుదలకు దారి తీయును?
1. నామమాత్రపు జాతీయాదాయం పెరుగుదల
2. ఆదాయ అసమానతలు పెరుగుదల
3. GNPకంటే జనాభా పెరుగుదల ఎక్కువగా ఉండుట
4. శ్రామిక ఉత్పాదకత, వాస్తవ ఉత్పత్తి పెరుగుదల

77. ఈ క్రింది వానిని జతచేయండి?

| | |
|---|---|
| ఎ) 14.6% | 1. NSSOవారి 64 రౌండ్‌లో పట్టణ నిరుద్యోగిత |
| బి) 17.64% | 2. 2011 జనాభా లెక్కలలో జనాభా వృద్ధిరేటు |
| సి) 8.4% | 3. NSSO వారి 64 రౌండ్‌లో గ్రామీణ నిరుద్యోగిత |
| డి) 7.4 | 4. 2009-10లో GDP వ్యవసాయ రంగ వాటా |

| | A | B | C | D |
|---|---|---|---|---|
| 1. | 2 | 4 | 1 | 3 |
| 2. | 4 | 2 | 3 | 1 |
| 3. | 4 | 2 | 1 | 3 |
| 4. | 2 | 4 | 3 | 1 |

78. క్రింది వాక్యాలకు సంబందించి

A. గిని గుణకం విలువ ఒకటి అనేది దేశజనాభాలో ప్రతి ఒక్కరికి సమాన ఆదాయ పంపిణీని తెల్పును

B. లారెంజ్ వక్రరేఖ, వక్రం పెరిగే కొద్ధి అసమానతలు పెరుగును.

సరియైనది ఏది

1. A మాత్రమే
2. B మాత్రమే
3. A మరియు B
4. A కాదు B కాదు.

79. క్రిందివానిలో ఆర్థిక వృద్ధికిగల ఆర్థికేతర ఆటంకం ఏది?

1. మార్కెట్ అసంపూర్ణతలు
2. పేదరికపు విషవలయాలు
3. మూలధనం కొరత
4. సాంఘీక సంస్థలు.

80. ఐక్యరాజ్యసమితి నిపుణుల ప్రకారం అల్పాభివృద్ధి దేశాలు?

1. సాంఘిక సంస్థలు బాగా వెనుకబడి ఉంటాయి.
2. తక్కువ వాస్తవ తలసరి ఆదాయము
3. అధిక జనాభా వృద్ధి
4. తక్కువ స్థాయి ఆర్థిక సాంకేతిక అభివృద్ధి

81. మంచి సగటుకు ఉండవలసిన లక్షణం కానిది

1. ప్రతిచయన స్థిరత్వం(sampling stability)ఉండాలి
2. బీజీయ ప్రస్తావన ( algebraic treatment) కు సరిపోవాలి
3. సులభంగా గణించాలి, అర్థంచేసుకోవాలి
4. స్పష్టంగా నిర్వచించబడరాదు.

82. క్రింది వానిని జత పరచండి?

| | |
|---|---|
| A) అంకమధ్యమం | 1) హిస్టోగ్రాం |
| B) గుణమధ్యమం | 2) విచలనాలు మొత్తం సున్న |
| C) హరమధ్యమం | 3) సూచీ సంఖ్యలు నిర్మాణం |
| D) బహుళకం | 4) కాలం, రేట్లు గణన |

1). A 2 B 3 C 4 D 1
2). A 2 B 3 C 1 D 4
3). A 3 B 2 C 1 D 4
4). A 2 B 1 C 3 D 4

83. క్రింది వానిలో బీజీయ ప్రస్తావనకు పనికి వచ్చేది.

1. A.M, G.M, H.M
2. A.M, మధ్యగతం, బహుళకం
3. వ్యాప్తి Q.D, S.D
4. ప్రామాణిక విచలనం

1. 1 మాత్రమే 2. 2 మాత్రమే
3. 1 మరియు 4 మాత్రమే 4. 1,2,3, మరియు 4.

84. వ్యాప్తికి సంబందించి సరియైనది ఏది ?

A. ఇది విస్తరణమానంనకు చెందినది
B. గణించెందుకు తక్కువ సమయంపట్టును.
C. అంత్యవిలువలు వల్ల ప్రభావితంకాదు
D. అన్ని అంశాలు పై అధారపడదు.

1) A మాత్రమే 2) A మరియు B
3) B మరియు C 4) A B D

85. క్రిందివానిలో తప్పుగా చెప్పబడిన జత ఏది?

1. కాలపరివర్తన పరీక్ష = $Po_1$ X $P_{10}$ =1
2. కారకాల పరివర్తన పరీక్ష = $P_{01}$ X $Q_{01}$ X $V_{01}$ = 1
3. సర్కులర్ పరీక్ష = $P_{01}$ X $P_{12}$ X $P_{20}$ =1
4. సామాన్య వక్ర రేఖలో $\bar{x} \pm \sigma$ = 68.27% అంశాలు

86. వ్యాప్తిని ఉపయోగించేది

1. వస్తునాణ్యత 2. షేర్ల ధరలుఒడుదుడుకులు
3. వాతావరణ అంచనాలు 4. అన్నియూ

87. వివృతాంత తరగతుల(open ends) లో కూడా గణించ వీలు అయ్యేది

1. అంకమధ్యమం, మధ్యగతం, బహుళకం
2. వ్యాప్తి, Q.D, M.D
3. Q.D, మధ్యగతం
4. మధ్యగతం, మధ్యమికవిచలనం

88. క్రింది వానిలో సరియైనది ఏది

A. మధ్యమ విచలనం అంకమధ్యమంద్వారా మాత్రమే గణిస్తారు.

B. ప్రామాణిక విచలనాన్ని ఏ సగటునుంచి అయినా గణించవచ్చు.

1. A మాత్రమే
2. B మాత్రమే
3. A మరియు B సరియైనవే
4. A,B రెండూ సరియైనవి కావు

89. క్రింది వానిలో సరికానిది ఏది

1. లాస్పేయర్ ధరసూచీలో, ఆధారసంవత్సర పరిమాణాన్ని భారితంగా తీసుకొనేను.
2. ఫిషర్ ధర సూచీలో ఆధార, వర్తమానసం॥ర పరిమాణాలను భారితంగా తీసుకొనేను
3. పాశ్చీపరిమాణసూచీలో, వర్తమాన సం॥ర పరిమాణాన్ని భారితంగా తీసుకొనేను
4. డోర్బిష్-భౌలే సూచీలో ఆధారవర్తమాన సం॥ర పరిమాణాలను తీసుకొనెను.

90. క్రింది వానిలో సరియైనది ఏది.

A. లాస్పియర్‌సూచీ Up ward bias ని కల్గి ఉంది

B. పాశ్చీసూచీ Up ward bias ని కల్గి ఉంది

C. పాశ్చీసూచీ Downward bias ని కల్గి ఉంది

D. లాస్పియర్‌సూచీ Downward bias ని కల్గి ఉంది

క్రింది కోడ్‌ను ఉపయోగించి సరియైనదాన్ని ఎన్నుకొనండి

1) A మరియు B 2) B మరియు D

3) A మరియు C 4) C మరియు D

91. క్రింది దత్తాంశానికి Inter-Quartile Range ని గణించండి

45,55 48, 58,65, 66,72,76, 78,79, 81

1. 25 2. 80

3. 35 4. 23

92. క్రిందివానిలో సరికానిది ఏది

1. లాస్పేయర్, పాశ్చీల అంకమధ్యమంమే డొర్బిష్ బౌలే సూచీ సంఖ్య
2. లాస్పేయర్, పాశ్చీల గుణమధ్యమమే ఫిషర్ సూచీల సంఖ్య
3. ఫిషర్‌సూచీ సంఖ్య ఆదర్శసూచీగా పిలవ బడుతుంది
4. ఫిషర్ సూచీ కాల, కారకాల,సర్కులర్ పరీక్షలను సంతృప్తి పరుస్తుంది.

93. ఒక శ్రేణిలో ఎటువంటి విస్తరణ లేని యెడల (if there is no dispersion in a series of data then which of the following is true) క్రిందివానిలో సరియైనది

1) అన్ని గణిత, స్థాన సగటులు సమానం
2) అన్ని గణిత సగటులు సమానం, కాని స్థానసగటులు సమానంగా ఉండవు
3) అన్ని స్థాన సగటులు సమానం, కాని గణిత సగటులు సమానంగా ఉండవు
4) ఏదీ కాదు.

94. r అనేది ధనాత్మకంగా ఎపుడు ఉండుననగా

1. X పెరిగి, Y తగ్గినపుడు
2. X తగ్గి, Y పెరిగినపుడు
3. X మరియు, Y తగ్గినపుడు
4. ఏదీ కాదు

95. X మరియు,Y అనే రెండు చలరాశుల సహసంబంధ గుణకం 0.75 అయితే, వాని మధ్య సంబంధం

1. ధనాత్మకం మరియు సంపూర్ణం
2. ధనాత్మకం మరియు సంపూర్ణం కాదు
3. రుణాత్మకం మరియు సంపూర్ణం
4. రుణాత్మకం మరియు సంపూర్ణం కాదు

96. క్రింది వానిలో సరియైనది ఏది

1. సహసంబంధ గుణం ఎల్లపుడూ ధనాత్మకం
2. r = + 1 లేదా -1, అయితే సహసంబంధం సంపూర్ణం
3. రెండు చరరాశులు తగ్గుతుంటే అది రుణాత్మక సహసంబందం
4. రెండు చరరాశులు వ్యతిరేఖ దిశలో పయనిస్తే అవి రుణాత్మక సహసంబందం

1) 1 మరియు2 2) 2 మరియు 3

3) 2 మరియు4 4) 2,3, మరియు 4

97. అసంతులిత వృద్ధిని సమర్థించినది
   1. లూయిస్, సింగర్, కిండల్ బర్గర్,
   2. నర్క్స్, కిండల్‌బర్గర్, రొడాన్, రోస్టోవ్
   3. హర్షమన్, నర్క్స్, రోస్టోవ్
   4. కిండల్ బర్గర్, సింగర్, స్ట్రీటన్, రోస్టోవ్

98. సాధారణ వృద్ధిరేటును ఈ విధంగా గణిస్తారు.
   1. తలసరి ఆదాయ వృద్ధిరేటు – జనాభావృద్ధిరేటు
   2. పొదుపును మూలధన ఉత్పత్తినిష్పత్తిచే భాగించుట
   3. వృద్ధిరేటును జనాభా వృద్ధిరేటుచే భాగించుట
   4. తలసరి ఆదాయవృద్ధిరేటు + జనాభా వృద్ధిరేటు

99. మార్క్స్ విశ్లేషణలో, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధిచెందక పూర్వం కన్పడే అభివృద్ధి దశలు
   1. ఆదిమ కమ్యూనిజం
   2. బానిస దశ.
   3. ఫ్యూడలిజం
   4. పై వన్నియూ

100. ఈ దేశాల విషయంలోతప్ప దీర్ఘకాలంలో వాస్తవ తలసరి ఆదాయంపెరుగుదల ఆర్థికాభివృద్ధికి మంచి ప్రాతిపదికగా చెప్పవచ్చు
   1. OPEC దేశాలు
   2. లాటిన్ అమెరికా దేశాలు
   3. NATO దేశాలు
   4. కమ్యూనిష్ట్ దేశాలు

## KEY

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 11) 3 | 21) 3 | 31) 1 | 41) 2 | 51) 4 | 61) 4 | 71) 2 | 81) 4 | 91) 4 |
| 2) 1 | 12) 3 | 22) 1 | 32) 1 | 42) 4 | 52) 1 | 62) 2 | 72) 4 | 82) 1 | 92) 4 |
| 3) 3 | 13) 3 | 23) 2 | 33) 1 | 43) 2 | 53) 4 | 63) 4 | 73) 1 | 83) 3 | 93) 1 |
| 4) 3 | 14) 3 | 24) 2 | 34) 1 | 44) 3 | 54) 3 | 64) 3 | 74) 4 | 84) 4 | 94) 3 |
| 5) 4 | 15) 4 | 25) 4 | 35) 2 | 45) 4 | 55) 1 | 65) 3 | 75) 3 | 85) 2 | 95) 2 |
| 6) 3 | 16) 4 | 26) 3 | 36) 1 | 46) 4 | 56) 3 | 66) 1 | 76) 4 | 86) 4 | 96) 3 |
| 7) 2 | 17) 2 | 27) 2 | 37) 2 | 47) 3 | 57) 2 | 67) 2 | 77) 2 | 87) 3 | 97) 4 |
| 8) 3 | 18) 3 | 28) 2 | 38) 3 | 48) 4 | 58) 3 | 68) 2 | 78) 2 | 88) 4 | 98) 2 |
| 9) 2 | 19) 4 | 29) 4 | 39) 2 | 49) 3 | 59) 4 | 69) 4 | 79) 4 | 89) 3 | 99) 4 |
| 10) 2 | 20) 2 | 30) 1 | 40) 2 | 50) 3 | 60) 2 | 70) 4 | 80) 2 | 90) 3 | 100) 1 |